విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

మామిడికుదురు: పాశర్లపూడి గ్రామ పరిధిలోని బొమ్మిడి పాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నవ యువ క్రీడా యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులు, క్రీడాసామగ్రి అందించారు. ఇదే పాఠశాలలో పనిచేసిన అప్పనపల్లికి చెందిన రిటైర్డ్ టీచర్ బొంతు నీలవేణి స్మారకార్థం ఆమె కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయిని ఎ.వెంకట శ్యామలావతి, స్థానిక పెద్దలు బొమ్మిడి నాగేశ్వరరావు, కొల్లు ఏడుకొండలు, కర్రి రమణ సీఆర్పీ జ్యోతి సంఘం అధ్యక్షుడు బొంతు చంద్రమోహన్, కార్యదర్శి బొంతు మధుకుమార్, సభ్యురాలు రొక్కాల జ్యోతి పాల్గొన్నారు.



జగన్ పాలనలో పేదల సంక్షేమం

- ఎమ్మెల్యేలు జగ్గిరెడ్డి, చిట్టిబాబు, వరప్రసాదరావు
- కొత్తపేట, మాచవరం, మేడిచర్ల పాలెంలో గడపగడపకూ..


కొత్తపేటలో లబ్ధిదారులకు బ్రోచర్ అందచేస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

కొత్తపేట: వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చిన ఘనత సీఎం జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. స్థానిక 3 వ సచివాలయం పరిధిలో శుక్రవారం ఎమ్మెల్యే జగ్గిరెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వివిధ ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలను లబ్ధిదారులకు వివరించారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సీఎం జగన్ పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ జి.రమాదేవి, మండల కన్వీనర్ ఎం.వీరభద్రరావు, అధికారులు పాల్గొన్నారు.

మాచవరంలో..

అంబాజీపేట: మండలంలోని మాచవరంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగవరపు నాగరాజు ఆధ్వర్యన గడపగడపకూ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, వృద్ధుల్ని ఆప్యాయంగా పలకరిస్తూ నాలుగేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలతో పాటు అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, బొంతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేడిచర్లపాలెంలో..

మలికిపురం: మండలంలోని మేడిచర్ల పాలెంలో శుక్రవారం ఎమ్మెల్యే రాపాక గడప గడపకూ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే రాపాక పాల్గొని ఇంటింటికీ తిరిగారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం లక్ష్యాలను, చేపట్టిన అభివృద్ధిని, అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కానూరి బాబి, గుబ్బల పుల్లయ్య, చింతా రాజబాబు, కొల్లాబత్తుల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి ఆర్థిక సాయం

సఖినేటిపల్లి: టేకిశెట్టిపాలెంలో శుక్రవారం చిన్నారి ఇంజేటి అలెక్స్‌కు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ఆర్థిక సాయం పంపిణీ చేశారు. చిన్నారికి ఎడమ కన్ను దెబ్బతిని ట్రీట్‌మెంట్ తీసుకుంటోంది. ఈ తరుణంలో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా సభ్యులు కలసి కొంత సొమ్మును సమకూర్చారు.





సార్వా ఊడ్పులు ప్రారంభం

సఖినేటిపల్లి: మండలంలో వివిధ గ్రామాల్లో శుక్రవారం సార్వా సీజన్‌కు సంబంధించి వరి ఊడ్పులు ప్రారంభమైనట్టు ఏవో పీవీ నరసింహారావు తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రాథమికంగా ఆరు ఎకరాల్లో నాట్లు మొదలు పెట్టినట్లు, సుమారు 120 ఎకరాలకు సంబంధించి నారుమడులు సిద్ధంగా ఉన్నట్టు ఆయన చెప్పారు. త్వరలో ఆయా ఏరియాల్లో కూడా వరినాట్లు మొదలవుతాయని ఆయన వెల్లడించారు.

PUBLIC NOTICE

Sri BOKKA SRINIVASBABU, ... M/s. SHRIRAM FINANCE LTD., ... SCHEDULE: Dr. B.R. Ambedkar Konaseema District, ... M. RAVI RAM, Smt. M. SAIDEVI

PUBLIC NOTICE

Smt. DEVINA V.V. SWARNA LATHA, ... M/s. SHRIRAM FINANCE LTD., ... SCHEDULE: Dr. B.R. Ambedkar Konaseema District, ... M. RAVI RAM, Smt. M. SAIDEVI

పేదలకు వరం జగనన్న సురక్ష


లూటుకుర్రులో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు


సఖినేటిపల్లిలో ధ్రువపత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

కొత్తపేట/రావులపాలెం/సఖినేటిపల్లి/ఆలమూరు/మామిడికుదురు: ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు పొందే విషయంలో అర్హులైన పేద, మధ్య తరగతి ప్రజలకు జగనన్న సురక్ష ఓ వరమని కార్యక్రమంలో పాల్గొన్న వివిధ నాయకులు పేర్కొన్నారు. కొత్తపేట సచివాలయం-3లో తహసీల్దార్ జీడీ కిశోర్ బాబు, ఎంపీడీవో ఈ.మహేశ్వరరావు అధ్యక్షతన, రావులపాలెం మండలం దేవరపల్లి, రావులపాడుల్లో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. సఖినేటిపల్లి-2లో తహసీల్దార్ బీమారావు, ఎంపీడీవో వై.రామకుమారిల అధ్యక్షతన నిర్వహించగా ఎమ్మెల్యే రాపాక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలమూరు మండలం ఆలమూరు-2, పినపళ్లల్లో తహసీల్దార్ ఐపీ శెట్టి, ఎంపీడీవో జాన్‌లింకన్ అధ్యక్షతన సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. దరఖాస్తుదారులకు వివిధ ధ్రువపత్రాలను ఆయా గ్రామాల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అందజేశారు. సర్పంచులు దొమ్మేటి అర్జున్ రావు, మట్టా సత్య దేవి, కార్యదర్శులు దుర్గాప్రసాద్, పట్టాభి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలానికే మెజారిటీ అభిప్రాయం

రావులపాలెం: స్థానిక గ్రామ పంచాయతీకి చెందిన షాపుల లీజు వ్యవధి ఈ నెలాఖరుతో పూర్తి కానుండటంతో శుక్రవారం పంచాయతీ వద్ద సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి అధ్యక్షతన ప్రజాభిప్రాయం కోసం గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభకు అధిక సంఖ్యలో గ్రామస్తులు, వ్యాపారులు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొని పంచాయతీకి ఆదాయం సమకూర్చే విధంగా షాపులకు బహిరంగ వేలం నిర్వహించాలని వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తొలుత పంచాయతీ కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్ గ్రామసభలో మాట్లాడుతూ పాత లీజు కాలం గడువు ముగుస్తుండటంతో పంచాయతీకి ఆదాయం సమకూరేలా తదుపరి చర్యలకు ప్రజాభిప్రాయం కోసం ఈ సభ నిర్వహిస్తున్నామన్నారు. మహాత్మాగాంధీ షాపింగ్ కాంప్లెక్స్ 60 షాపులు, మార్కెట్ షాపులు 20 మొత్తంగా 80 షాపులకు ఉన్న నియమ నిబంధనలు, గత లీజుదారులు ఉల్లంఘించిన నియమాలు, వారు పంచాయతీకి చెల్లిస్తున్న అద్దెలు, తదితర వివరాలను వెల్లడించారు. గ్రామసభలో అధిక శాతం మెజార్టీ అభిప్రాయం బహిరంగ వేలానికి మద్దతు తెలిపారన్నారు. దీనికి అనుగుణంగా బైలాను మార్పులు చేసి చట్టపరిధిలో షాపులకు త్వరలోనే బహిరంగ వేలం నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బొక్కా ప్రసాద్, చాంబర్ అధ్యక్షుడు కర్రి నాగిరెడ్డి, ఈఓపీఆర్డీ కృష్ణ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



చెముడులంకలో తాటాకిళ్ల దగ్ధం

ఆలమూరు: మండలంలోని చెముడులంకలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమవడంతో ముత్తాబత్తుల వీర్రాజు, చిన్న కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు. ఈ ప్రమాదంలో రూ.3 లక్షల ఆస్తి నష్టం ఉంటుందని అంచనా. సమాచారం తెలుసుకుని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.15 వేలు, 50 కిలోల బియ్యం, నూతన వస్త్రాలు, వంట పాత్రలను తక్షణ సాయంగా అందించారు. అలాగే సర్పంచ్ తమ్మన శ్రీనివాసు రూ.5 వేలు, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అలాగే బాధిత కుటుంబాలను ప్రభుత్వం నుంచి సాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఐపీ శెట్టి, పంచాయతీ కార్యదర్శి యు.రేణుక, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడి సతీమణికి సన్మానం

అంబాజీపేట: ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎస్‌బీఐ ఆదేశాల మేరకు స్వాతంత్ర్య సమరయోధుడు ఆకెళ్ల లక్ష్మీనరసింహమూర్తి సతీమణి ఆకెళ్ల సుభద్రకు సన్మానం చేశారు. అంబాజీపేట పెద్దవీధిలో నాగమల్లి చెట్టు వద్ద గరిమెళ్ల శ్రీనివాస్ స్వగృహంలో జరిగిన కార్యక్రమానికి ఎస్‌బీఐ మేనేజర్ ఎం.సురేష్ అధ్యక్షతన వహించారు. నగదు అధికారి బెహరా రాజేష్, ముక్కవిల్లి విశ్వనాథం, గరిమెళ్ల శ్రీనివాస్ దంపతులు, స్థానికులు పాల్గొన్నారు.

గంజాయి తాగే వారిని విచారిస్తున్న పోలీసులు


రావులపాలెం: గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు స్థానిక యువత గంజాయి బారిన పడకుండా చేపట్టే చర్యల్లో భాగంగా స్థానికంగా గంజాయి తాగే అలవాటు ఉన్నవారిని, పాత కేసుల ఆధారంగా గుర్తించిన వారిని విచారిస్తున్నట్టు రావులపాలెం ఎస్సై ఎం.వెంకటరమణ శుక్రవారం తెలిపారు. సోషల్ మీడియాలో గంజాయి తాగుతూ ఇద్దరు సచివాలయ ఉద్యోగులు పట్టుబడినట్టు వస్తున్న వార్తలపై ఎస్సై స్పందించారు. రెండు రోజుల క్రితం రాత్రి సమయంలో గస్తీ తిరుగుతుండగా అల్లరిగా తిరిగే పలువురు యువకులను స్టేషన్ తీసుకువచ్చి కౌన్సెలింగ్ ఇచ్చి పంపామన్నారు. అయితే గంజాయి తాగే అలవాటు ఉన్న వారిని విచారిస్తున్నామన్నారు. వారి నుంచి గంజాయిని స్థానికంగా సరఫరా చేసే వారిని పట్టుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిపై సీఐ ఎస్.రజనీకుమార్‌ను వివరణ కోరగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నట్టుగా ప్రస్తుతానికి ఎవరినీ అదుపులోకి తీసుకోలేదన్నారు. అయితే గంజాయి తాగే అలవాటు ఉన్న ఇద్దరు సచివాలయం ఉద్యోగులను విచారించామని ఆయన స్పష్టం చేశారు.







అశృనివాళి



కీ॥ శే॥ శ్రీ అల్లూరి కృష్ణంరాజు గారు

మాజీ శాసనసభ్యులు, రాజోలు

జననం : 16-04-1941

మరణం : 12-07-2023

మాకు రాజకీయ జీవితం ఇచ్చింది మీరే... మన రాజోలు దీవికి అభివృద్ధి చూపింది మీ దారే...
ప్రత్యర్థికి విమర్శ లేకుండా చేసిన ఖ్యాతి, ప్రతిక్షణం ప్రజాంకితమయ్యే నీతి
మీ నుంచే నేర్చుకున్నాం, విజయాలను అందుకున్నాం.
నా రాజకీయ జీవిత ప్రదాత శ్రీ అల్లూరి కృష్ణంరాజు గార్కి ఇవే నా జోహార్లు.
మీరు దివికేగినా... మీ ఆశయస్ఫూర్తి మాకు కొండంత బలం.
మీ జ్ఞాపకాలు, అడుగుజాడలు మాకు వరం.

చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ - శ్రీమతి వరలక్ష్మి

బీసీ సంక్షేమ, సమాచార పౌరసంబంధ, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు

నరేన్ - స్రవంతి | **ఉమాశంకర్ - జాహ్నవి**